# INTERACTIVE TALK

# WOMEN RIGHTS

# 27$^{TH}$ OCTOBER, 2018

The Women Empowerment Cell organised an interactive session on "Women rights" to all PG Girls Students by Smt. M. Babitha, Mahila Sessions Judge, Vijayawada. On that day Sri. Dyva Prasad, Additional public prosecutor, Sri Tirupathirao, SI, Two Town police Station, Smt. Ch. Radha Kumari, Ladies Secretary, Bezwada bar Association, Vijayawada and Sri S. Srinivasa Rao, Senior Advocate also addressed the students to create awareness on Women Protection Acts on 27$^{th}$ October 2018.



**Smt. M. Babitha, Mahila Sessions Judge, Vijayawada**



**Smt. Ch. Radha Kumari, Ladies Secretary, Bezwada bar Association, Vijayawada**



**Sri S. Srinivasa Rao, Senior Advocate Vijayawada**



**Sri Tirupathirao, SI, Two Town police Station**

# Paper Clippings

# మహిళలకు రక్షణగా చట్టాలు

» సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కోవాలి » మహిళా సెషన్స్ కోర్టు జడ్జి బబిత » కేబీఎన్ కళాశాలలో సదస్సు



మాట్లాడుతున్న న్యాయమూర్తి బబిత



సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

**వన్‌టౌన్, అక్టోబరు 27:** మహిళల రక్షణకు అనేక చట్టాలు కవచంలా ఉన్నాయని మహిళా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.బబిత తెలిపారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల మహిళా సాధికారత వేదిక, న్యాయవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'మహిళా రక్షణ-చట్టాలు' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వికాసానికి, వారి రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, ఇతర సంఘటనలపై వెంటనే స్పందించి ఫిర్యాదు చేస్తే, వారికి న్యాయం చేయటానికి చట్టబద్ధమైన వివిధ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎటువంటి సంఘటనలు ఎదురైనా మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.దైవ ప్రసాద్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల మహిళలపై చాలా అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు విభాగాలు నిరంతరం పని చేస్తున్నాయన్నారు. న్యాయవాది సంపర శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు తమకు జరిగిన అన్యాయంపై వెంటనే స్పందిస్తే న్యాయం జరగడంతో పాటు అటువంటి నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. మహిళా సాధికారిత వేదిక కన్వీనర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి సి.రాధాకుమారి, సాధికారిత వేదిక సభ్యులు ముజరున్నీసా, శైలజ, పి.భారతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 28 October 2018
https://epaper.andhrajyothy.com/c/33518453



సమావేశంలో మాట్లాడుతున్న ఎం. బబిత

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- మహిళలకు అండగా పలు చట్టాలు
- మహిళా సెషన్స్ కోర్టు న్యామమూర్తి ఎం బబిత



పాల్గొన్న విద్యార్థులు

**వన్‌టౌన్, అక్టోబర్ 26 (ప్రభన్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే చక్కని జీవితాన్ని కొనసాగించేందుకు అవకాశముంటుందని, ప్రధానంగా మహిళలకు అండగా పలు చట్టాలు ఉన్నాయని మహిళా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం. బబిత అన్నారు. కెబియన్ కళాశాలలోని మహిళా సాధికారత వేదిక, న్యాయవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వ ర్యంలో మహిళా రక్షణ చట్టాలపై అవగా హన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన బబిత మాట్లాడుతూ ఇత రుల మనో భావాలను దెబ్బతీసే ప్రతిచర్య చట్టరీత్యా నేరమేనన్నారు. మహి ళలపై జరుగే అఘాయిత్యాలు, ఇతర సంఘటనలపై వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినట్లయితే వారిక తగిన న్యాయం చేయటానికి చట్టబద్ధమైన వివిధ వ్యవస్థలు అందుబాటులో ఉన్నా యన్నారు. మహిళలు ఎటువంటి సంఘ టనలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. అప్పుడే సమాజంలో రాణింపు ఉంటుందన్నారు. మహిళలకు అనేక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. దైవ ప్రసాద్ మాట్లాడుతూ తప్పు చేసిన తరువాత ఆ తప్పు చేయటం చట్టరీత్యా నేరమని తమకు తెలియదని చెప్పటానికి అవకాశం లేదన్నారు.

అందువలనే కనీసం తమ చుట్టూ ఉన్న సమాజంలో ఎలా నడుచుకోవాలనే అంశాలపై అవగాహన ఉండాలన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్‌పెక్టర్ తిరుపతిరావు మాట్లా డుతూ మహిళలపై రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు విభా గాలు నిరంతరం పని చేస్తున్నాయన్నారు. సీనియర్ న్యాయవిది సంపర శ్రీనివా సరావు మాట్లాడుతూ ప్రధానం గా కళాశాలల్లో ర్యాగింగ్‌కు విద్యార్థులు చాలా దూరంగా ఉండాలన్నారు. కార్య క్రమ ఇన్‌ఛార్జి, సాధికారితవేదిక కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి కూడా ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి సీ. రాధాకుమారి, సాధికారత వేదిక సభ్యు లు ముజరున్నిసా, ఓ. శైలజ, పీ. భారతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

Sun, 28 October 2018
epaper.prabhanews.com/c/33518523